Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
రాయలసీమ జిల్లాలు
ఆదివారం | 16 జూన్ 2024 | పేజీలు 8

# తొరలోనే రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం



-రవాణా శాఖ మంత్రి మండిపల్లి

**కడప సూర్య వాస్తవం బ్యూరో:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మహిళలకు త్వరలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని త్వరలోనే అమలు చేస్తామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. కడపలో శనివారం ఆయన మాట్లాడుతూ పొరుగు రాష్ట్రాలైన తెలంగాణ, కర్ణాటకలో ఇప్పటికే ఈ పథకం అమలవుతున్నందన్నారు. ఏపీలో మరింత లోతుగా అధ్యయనం చేసి పొరపాట్లకు తావు లేకుండా రాష్ట్రంలో ప్రవేశపెడతామని మంత్రి తెలిపారు.

# అడుగడుగునా నీరాజనం



వివరాలు 2లో

మంత్రి హెూదాలో మొదటిసారి జిల్లాకు వచ్చిన సందర్భంగా మంత్రి మండిపల్లికి ఘన స్వాగతం పలుకుతున్న టిడిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజలు





# రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

కడపలో శ్రీ విజయదుర్గా దేవి ఆలయంలో మంత్రి పూజలు



**కడప సూర్య వాస్తవం బ్యూరో:** రాష్ట్ర సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజన్ కు అనుగుణంగా ముందుకు వెళ్లడమే తన ఏకైక లక్ష్యమని రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన సర్వీసులశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తన సొంత నియోజకవర్గమైన రాయచోటికి వెళుతూ మధ్యలో కడప నగరంలోని శ్రీ విజయ దుర్గాదేవి ఆలయాన్ని సందర్శించి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తనపై నమ్మకంతో అతి పెద్ద బాధ్యత పెట్టారని ఆయన నమ్మకాన్ని ఏమాత్రం వమ్ము చేయకుండా ప్రజలకు సుపరిపాలన అందించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఉమ్మడి కడప జిల్లాతో పాటు రాష్ట్ర మిగతా 2లో

# రైతు భరోసా కేంద్రాలు ఆకస్మికంగా తనిఖీ

**సిద్ధవటం సూర్య వాస్తవం:** సిద్ధవటం మండలంలోని టక్కోలి, మాచుపల్లి రైతు భరోసా కేంద్రాలను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేసినట్లు బద్వేలు సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం నాగరాజ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కేంద్రాల్లోని పలు రికార్డ్స్, రిజిస్టర్ లను క్షుణ్ణంగా పరిశీలించి వ్యవసాయ సిబ్బందికి తగు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. టక్కోలి రైతు భరోసా కేంద్రంలో 60 బస్తాల యూరియా నిల్వ ఉందని అవసరమైన రైతులు పొందవచ్చునన్నారు. త్వరలో పీఎం కిసాన్ నిధులు విడుదల చేసే అవకాశం ఉన్నందున ఫిజికల్ వెరిఫికేషన్ ప్రక్రియను వేగవంతం చేసి పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. పచ్చి రొట్ట ఎరువుల ప్రాధాన్యతను వివరించడం జరిగిందన్నారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ ఆశాజనకంగా ఉన్నందున రైతు భరోసా కేంద్రం సహాయకులు ఎల్ల వేళలా అందు బాటులో ఉండి రైతులకు అన్ని రకాల సేవలు అందించాలన్నారు. రికార్డ్ సక్రమంగా నిర్వహించాలని, అవసరమగు ఎరువులకు వెంటనే ఇండెంట్ పెట్టాలన్నారు. రైతులకు అవసరమయ్యే రసాయనిక ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలన్నారు.రైతులు పంట రకాల విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా బిల్లులు తీసుకోవాలన్నారు. సదరు బిల్లులు, విత్తన సంచి, లేబుల్స్ పంట కోత పూర్తి అయ్యేవరకు భద్ర పరుచుకోవాలన్నారు. విత్తన మొలక శాతం నిర్ధారణ చేసుకోవాలని, విత్తనాలు, పురుగు మందులు నాణ్యత పరీక్షలు బద్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డు పరిధిలోని నాణ్యత పరీక్ష కేంద్రంలో ఉచితంగా చేసుకోవచ్చునన్నారు.రైతు సోదరులు సమీప రైతు భరోసా కేంద్రాన్ని ఎప్పటి కప్పుడు సంప్రదిస్తూ అన్ని రకాల సేవలు పొందాలని ఆయన పేర్కొన్నారు.



# రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలి

-ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డా. తులసి రెడ్డి

**కడప సూర్య వాస్తవం బ్యూరో :** రాయలసీమలో హైకోర్టు కానీ, హైకోర్టు బెంచి కానీ ఏర్పాటు చేయాలని ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డా. తులసి రెడ్డి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ.. 1937 నాటి శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం రాజధాని, హైకోర్టు రెండింటిలో ఒకదానిని రాయలసీమలో ఏర్పాటు చేయాలన్నారు. ఈ ఒప్పందాన్ని అనుసరించి 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినప్పుడు రాజధాని రాయలసీమ, హైకోర్టు కోస్తాలో ఏర్పాటు చేశారన్నారు.



## ప్రభుత్వ బాలుర వసతి గృహము పరిశీలన



**కడప (సూర్య వాస్తవం):** ఎస్.బాబా ఫక్రుద్దీన్, సెక్రటరీ-కం-సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు కడప నగరంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహమును మరియు ప్రభుత్వ పరిశీలన గృహమును విజిట్ చేయడం జరిగినది. పిల్లలు ఏ ఏ తరగతులను అభ్యసిస్తున్నారు అడిగి తెలుసుకున్నారు, తరగతి గదులను, వంటశాలను పరిశీలించారు. పిల్లలకు అందుతున్న భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి బాలల సంరక్షణ కొరకు స్నేహపూర్వక న్యాయ సేవలు పథకం 2015 వివరించారు, విద్య విలువైనది క్రమశిక్షణతో అభ్యసించాలి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, పిల్లల విద్యా ఆరోగ్య విషయాల పట్ల తగు జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశించారు. ఏవైనా సమస్యలుంటే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, కడప వారి దృష్టికి తీసుకొని రావచ్చును అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర వసతి గృహము సూపరిండెంట్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, వైద్యురాలు మరియు పిల్లలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నగర్లో పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**రైల్వే కోడూరు సూర్య వాస్తవం:** మండలంలోని అంబేద్కర్ నగర్లో ఎర్రతోట బాబు అనే వ్యక్తి చనిపోవడం తెలుసుకున్న సందర్భంలో నూతనంగా ఎమ్మెల్యే కాబడిన అరవ శ్రీధర్ హుటాహుటిన మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా అత్యంత ఆప్తులు బాబు చనిపోవడం అత్యంత బాధాకరమని ఆయన అన్నారు. అదేవిధంగా పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట డు తిప్పన రాజశేఖర్ వేణు రమణ కూటమి జనసేన బిజెపి తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఇన్చార్జి, ఎమ్మెల్యే ను కలిసిన పోలీసు అధికారులు



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):**రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఐదు మండలాలకు సంబందించిన కొంత మంది పోలీసు అధికారులు రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డిని, రైల్వే కోడూరు నూతనంగా ఎన్నికైన ఉమ్మడి జనసేన శాసనసభ్యులు శ్రీధర్ లను ముక్కావారిపల్లి ముక్కా రూపానంద రెడ్డి, స్వగృహం వద్ద ఇరువురుని మర్యాదపూర్వకంగా శనివారము కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారిరువురికి శాలువా కప్పి పుష్ప గుచ్ఛంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రైల్వే కోడూరు సిఐ బాబు,కోడూరు ఎస్సై నాయక్, ఎస్సై చిన్నపెద్దయ్య, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జనసైనికుని పాదయాత్ర

**నందలూరు, సూర్య న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో జనసేన పార్టీ అద్భుతమైన విజయం సాధించడంతో మండలంలోని పాటూరు గ్రామపంచాయతీ ఎర్రి పాపయ్య గారి పల్లె గ్రామానికి చెందిన మట్టి వెంకటసుబ్బయ్య కాసుల గుట్ట లక్ష్మీనరసింహస్వామి గుడి దగ్గర దర్శనం చేసుకుని,గండి ఆంజనేయ స్వామి ఆలయానికి శనివారం పాదయాత్ర చేపట్టాడు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యల్లటూరు శివరామరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, తిప్పాయిపల్లి ప్రశాంత్, మంటి వెంకట సుబ్బయ్య, పులి నరసిం హులు, శివ ,శ్రీధర్ ,నాని, సాయి రాజు, బాలు, హర్ష, శివ,కమల్,భాష ,శ్రీకాంత్ ,హరికృష్ణ ,శ్రీనివాసులు, ఖాదర్, మహేష్ ,కుమ్మగిరి ,వెంకటయ్య ,కిట్టయ్య,కిషోర్, రేగిమడుగుల హరి తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి మండిపల్లికి అడుగడుగునా నీరాజనం



**అన్నమయ్య సూర్య వాస్తవం:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా ఈనెల 12న ప్రమాణస్వీకారం చేసిన రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం నేడు శనివారం మొదటిసారిగా రాయచోటికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు గువ్వలచెరువు ఘాట్ దగ్గర నుంచి ప్రజలు విశేష సంఖ్యలో రోడ్డు ఇరువైపులా బారులు తీరి మంత్రికి ఘన స్వాగతం పలికారు. గువ్వల చెరువు నందు క్రేన్ ద్వారా భారీ గజమాలతో ప్రజలు స్వాగతించారు. ఇసుక వేస్తే రాలనంత జనం హాజరై డప్పు వాయిద్యాలు, బాణాసంచా పేలుళ్లతో గువ్వల చెరువు, కొత్తరోడ్డు, నారాయణపురం, నీలకంఠరావుపేట, రామాపురం, గంగనేరు, కొండవాండ్లపల్లె, చిట్లూరు, బండపల్లె, బిట్స్ కళాశాల, రింగ్ రోడ్డు, మీదుగా రాయచోటి పట్టణంలో భారీ ర్యాలీ ద్వారా మంత్రివర్యులు పార్టీ కార్యాలయం చేరుకున్నారు. రామాపురం ప్రజలు రెండు భారీ క్రైన్ ల ద్వారా గజమాలతో మంత్రివర్యులకు స్వాగతం పలికారు. అదేవిధంగా రోడ్డు కిరువైపులా ప్రజలు ఊరూరా నిలబడి బొకేలు, పూలమాలతో మంత్రికి స్వాగతం పలుకుగా ప్రతి ఒక్కరినీ మంత్రి చిరునవ్వుతో ప్రతి నమస్కారం చేస్తూ పేరుపేరునా పలకరిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. గతంలో ఎన్నడూ ఎప్పుడూ చూడని విధంగా గువ్వల చెరువు ఘాటు నుంచి రాయచోటి టిడిపి కార్యాలయం వరకు ర్యాలీ ద్వారా ప్రజలు రావడంతో బస్సులో వెళ్లే ప్రయాణికులు ప్రజలకు, మంత్రివర్యులకు చేతులు ఊపుతూ ప్రయాణికులు తమ ఆనందం వ్యక్తం చేశారు. గువ్వలచెరువు ఘాట్ నుంచి రాయచోటి రింగ్ రోడ్డు వరకు భారీ సంఖ్యలో ప్రజలు

## రాష్ట్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ



**(మొదటి పేజీ తరువాయి)**అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని అన్నారు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిపించిన రాయచోటి నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని ఆ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా పాటు పడతానని తెలిపారు. తనపైన నమ్మకంతో గురుతర బాధ్యతలు ఉంచి ముఖ్య మంత్రి చంద్రబాబుకు, నారాలోకేష్ కు ధన్యవాదాలు తెలిపారు.

**అభిమానుల బ్రహ్మరథం:**రాయచోటికి వెళుతూ నగరంలోని శ్రీవిజయదుర్గాదేవి ఆలయాన్ని మంత్రి మండిపల్లి సందర్శించారు. వందలాదిగా తెలుగుదేశం పార్టీ అభిమానులు, కార్యకర్తలు మండిపల్లి అభిమానులు ఆలయానికి చేరకున్నారు. పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లు చేశారు. ఘనంగా స్వాగతం పలికి తన అభిమానాన్ని చాటుకున్నారు. పూలమాలలు, బొకేలు అందించి అభినందించారు. పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి మండిపల్లి జిందా బాద్ అంటూ నినాదాలు చేశారు. రాయచోటి ప్రాంతం నుంచి వచ్చిన అభిమానులు పూలవర్షం కురిపించారు.

## సౌమ్యనాథుని సన్నిధిలో రాష్ట్ర ఆడిట్ అధికారులు



నందలూరు, సూర్య న్యూస్ : జిల్లాలో చారిత్రాత్మక, సుప్రసిద్ధ దేవాలయమైన నందలూరులోని శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయాన్ని శనివారం సాయంత్రం రాష్ట్ర ఆడిట్ ఏజీ అధికారులు సుమేద్ బోది, మహేశ్వర రాజులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ విశిష్టత గురించి వివరించారు. ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. వీరి తో పాటు జిల్లా పరిషత్ అధికారులు దేవదర్శన్ రెడ్డి, వరుణ్, ఎంపీడీవో ప్రకాష్, సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం స్వామివారిని దర్శించుకున్నారు.

## దివ్యాంగులకు మేకలు పంపిణి

**బంగారుపాళ్యం సూర్య వాస్తవం:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం యాదమరి మండల పరిధిలోని జోడి చింతల వద్ద గల సుచి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో దివ్యాంగుల కుటుంబాలకు శనివారం మేకలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సుచి స్వచ్ఛంద సంస్థ అధినేత పాల్ విజయ్ కుమార్ గ్లోరీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆదాయం ఉత్పత్తి పెంచడానికి పనికి ఆహార పథకం కూలి పనిచేసే వారికి పనిముట్లు ప్రజలు ఆరోగ్యంగా జీవించడానికి గత 40 సంవత్సరాలుగా ఎన్నో సేవా కార్యక్రమాలు అందించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏపిఎం పుష్పలత సీసీ బాలకృష్ణ పాల్గొని దివ్యాంగుల కుటుంబాలకు ఆర్థిక అభివృద్ధి పెంపొందించడానికి 20 కుటుంబాలకు మేకలను పంపిణీ చేయడంతో సంస్థ వారిని అభినందించారు. కార్యక్రమంలో సుచి స్వచ్ఛంద సంస్థ వారు జాకబ్ జాన్సన్, డి. చిన్నయ్య, సాదు భాయ్, యోహాన్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
ఆదివారం 16 జూన్ 2024

# మై భారత్ డిజిటల్ లిటరసీ ప్రోగ్రాంలో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్

- ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పౌరులకు అత్యుత్తమ ప్రజా సేవలను అందించడానికి
- యువతకు, దేశ నిర్మాణ ప్రయత్నాలకు చురుకుగా సహకరించడానికి వారికి జ్ఞానం , అంతర్దృష్టితో సన్నద్ధం చేసేది మై భారత్
- ప్రగతిశీల సాధికారత కలిగిన భారత్ యొక్క దృక్పథాన్ని సహకారం చేసుకునే దిశగా ప్రేరేపించబడ్డ మై భారత్



**మైదుకూరు సూర్య న్యూస్ :** మై భారత్ డిజిటల్ లీటరసి ట్రైనింగ్ ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా ఎన్ఎస్ఎస్ నేషనల్ సర్వీస్ స్కీమ్ వై వి యు యోగి వేమన విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యం లో వైవియూ యూనివర్సిటీ అనుసంధానమైన మైదుకూరు శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భూమిరెడ్డి రవి కళ్యాణ్ చిత్తూరులో శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాలలో వన్డే ప్రోగ్రాం లో ప్రధాని నరేంద్ర మోడీ గారిచే ప్రవేశపెట్టిన మై భారత్ డిజిటల్ లీటరసి ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు అటెండ్ కావడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్, పి. ఓ, భూమిరెడ్డి రవి కళ్యాణ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీల నుండి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు రావడం జరిగిందని మై భారత్ డిజిటల్ విధానం ద్వారా దేశంలో అత్యధికమైన మార్పులకు చోటు చేసుకుంటుందని ఎన్ ఎస్ ఎస్, ఎన్ సి సి వివిధ సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థి దశ నుండి ఉద్యోగ స్థాయి వరకు అన్ని విధాల మార్పులతో డిజిటల్ సౌకర్యాలతోనే దేశం ముందుకు పోతుం దని ఎన్ఎస్ఎస్ ఉన్నటువంటి వారి సేవా కార్యక్ర మాల ద్వారా సమాజంలో జరిగే విషయాలపై వాలంటీర్లుగా మేము సైతం అంటూ వివిధ సేవా కార్యక్రమాల ద్వారా ముందుకు వెళ్లే అవకాశం మై భారత్ డిజిటల్ లిటరసీ ద్వారా అందరూ భాగస్వామ్యలు అవుతారని సమాజంలో జరిగే ఎటువంటి పలు విషయాలపై కంప్యూటర్ అవగాహన పెంచుకొని ఆన్లైన్లో వచ్చేటువంటి విషయాలను స్పందిస్తూ వాటి డీటెయిల్స్ ను అక్కడే పొందుపరుస్తూ స్వచ్ఛందంగా సేవ కార్యక్రమానికి డిజిటల్ సేవ ద్వారా ముందుకు వెళుతుందని డిజిటల్ ఇండియా డిజిటల్ ఇండియాను గౌరవనీయులైన భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించాలని నిర్ణయించారు. 1 జూలై 2015. ఇది అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవల కోసం ప్రారంభించబడింది. డిజిటల్ ఇండియా డిజిటల్ కంట్రీ ఇంటర్నెట్ సేవలను వేగంగా మరియు పటిష్టంగా అందిస్తోంది, ఎందుకంటే ఇది నెట్ ఆర్క్ సమస్యగా ఉన్న గ్రామీణ ప్రాంతాలకు వర్క్ వైడ్ వెబ్‌ను అందించింది.సులభంగా దీర్ఘకాలం.డిజిటల్ ఇండియా భారతదేశంలోని అన్ని రకాల ప్రజలను డిజిటల్‌గా మార్చాలని మరియు పౌరులకు అత్యుత్తమ ప్రజా సేవలను అందించాలని కోరుకుం టోంది. దానికి కమర్షియల్ కూడా మద్దతు పలికింది. ఇది వంతెనకు కూడా సహాయపడు తుంది.మధ్య యువత ఉపాధిలో అంతరంఅభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందని ప్రాంతాలు. భారత్ బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ లిమిటెడ్, భరతేట్ ప్రాజెక్ట్ కంపెనీ,ఇది కుటుంబాలను అందిస్తుంది, అధిక వేగంతో కార్యాలయాలు లేదా కార్పొరేషన్లు అంతర్జాల చుక్కాని. ఇది కూడా గణనీయంగా తగ్గుతుందిదేశంలో నల్ల అవినీతి మరియు దురాశ అన్ని ఎక్స్ఛేంజీలు డిజిటల్‌గా పర్యవేక్షించబడతాయి యూనివర్సిటీ మంత్రిత్వ శాఖ మధ్య సహకార ప్రయత్నం యువతను శక్తివంతం చేయడంలో మరియు దేశ నిర్మాణ ప్రయత్నాలలో వారి చురుకైన నిశ్చితార్థాన్ని పెంపొందించడంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా మై భారత్ నిలిచింది. శిక్షణా సెషన్ హాజరైన వారికి, ముఖ్యంగా యువతకు, దేశ నిర్మాణ ప్రయత్నాలకు చురుకుగా సహకరించడానికి వారికి జ్ఞానం అంతర్దృష్టితో సన్నద్ధం చేయడం ద్వారా శక్తినిస్తుందనిఈ ఈవెంట్ నెట్‌వర్కింగ్ వాటాదారుల మధ్య సహకారం కోసం ఒక వేదికను నిలుస్తుంది భాగస్వామ్యాలు మరియు పొత్తులు భాగస్వామ్య లక్ష్యాల వైపు సామూహిక చర్యను నడపడానికి. ఆకర్షణీయమైన సెషన్‌లు మరియు చర్చల ద్వారా, అతిథులు మరియు హాజరైనవారు ప్రగతిశీల మరియు సాధికారత కలిగిన భారత్ యొక్క దృక్పథాన్ని సాకారం చేసుకునే దిశగా చురుకైన చర్యలు తీసుకోవడానికి మై భారత్ సేవలు పేరేపించ బడుతున్నాయనితెలపడం జరిగింది.



# ఈద్గాలో కావలసిన సదుపాయాలు కల్పించండి

-ఈద్గా మసీదులను పరిశీలించిన టిడిపి నాయకులు



**పులివెందుల అర్బన్ సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో గల పార్నపల్లి రోడ్డు కోతి సమాధి వద్ద మరియు పట్టణ పరిధిలో ఉన్న ఈద్గాను పులివెందుల టిడిపి నాయకులు బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్గాలో కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయాలని ముస్లిం సోదరులు, టిడిపి నాయకులు సింహాద్రిపురం మండల టిడిపి ఇంచార్జ మా రెడ్డి జోగి రెడ్డి, రాష్ట్ర మైనారిటీ సెల్ అధికార ప్రతినిధి మహబూబ్ బాషా, భాష, బాబా ఫక్రుద్దీన్, జాఫర్, ఖాసిం వలి, రహంతుల్లా, నల్లగారి భాస్కర్ రెడ్డి తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం ముస్లిం సోదరులకు అతి పవిత్రమైన ఈద్గా పండుగను పురస్కరించుకొని పట్టణంలో ఈద్గా మసీదులను పరిశీలించి, పండుగ రోజు ముస్లిం సోదరులకు అవసరమయ్యేటువంటి మంచినీటి సౌకర్యం తదితర అవసరమయ్యేటువంటి ఏర్పాట్లను మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు తెలియజేస్తూ, బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో ముస్లిం సోదరులు జరుపుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈద్గా మత పెద్దలు ముస్లింలు తదితరులు పాల్గొన్నారు

# జగన్ ఇంకా చావలేదనటం తెదేపా బలహీనతకు ప్రత్యక్ష నిదర్శనం

ఆత్మభిమానం, ఆత్మ గౌరవం కోసమే వైసిపీ లో చేరా - జగన్‌ను ప్రజలు, వైసిపీ శ్రేణులు రక్షించుకుంటాయి

ఇక నా పయనం జగన్ తోనే - వైసిపీ నేత రెడ్యం వెంకట సుబ్బారెడ్డి



**మైదుకూరు సూర్య న్యూస్ :** వైసిపీ నేత, మాజీ ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఓటమి పాలయ్యారని కానీ ఇంకా చావలేదంటూ టీడీపీ నేత చింతకాయల అయ్యన్న పాత్రుడు విషపూరిత, విద్వేష వ్యాఖ్యలు తెదేపా నీచ రాజకీయానికి, బలహీనతకు ప్రత్యక్ష నిదర్శనం అని వైసిపీ నేత, ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డారు.ఖాజీపేట మండలం, దుంపలగట్టు లోని ఆయన స్వగృహంలో శనివారం రెడ్యం విలేకరులతో మాట్లాడుతూజగన్ ఓడిపోయాడు కానీచావలా అపార ధన బలం, కుల బలం.. ప్రజా బలం తో పాటు తెలంగాణ ప్రభుత్వం లో జగన్ మనసులు ఉన్నారంటూ ఒక వ్యక్తి అయ్యన్న పాత్రుడితో వ్యాఖ్యా నించారంటే జగన్ అంటే వారికి ఎంత భయమో.జగన్ ప్రజా బలం పై వారికెంత నమ్మకమో.దీనిని బట్టి అర్థమవుతుందని ఆయన ధ్వజమెత్తారు. "పిల్లి సాపెనలకు ఉట్లు తెగనన్నట్లు" అయ్యన్న వ్యాఖ్యల తో జగన్ కు ఏమీ కాదని..జగన్ ను చంపడం ఎవరి తరం కాదని ప్రజలు, వైసిపీ శ్రేణులు జగన్ ను రక్షించు కుంటారని, మళ్ళీ గెలి పించుకుంటారని ఆయన విశదీకరించారు. ఇలాంటి నీచ, నికృష్ట వ్యాఖ్యలు చేసిన వాళ్ళందరూ కాలగర్భంలో కలిసిపోయారని వీరికీ ఇదే గతి అని ఆయన తీవ్రంగా హెచ్చరిం చారు. ఆంధ్ర జ్యోతి దినపత్రికలో పాపం ఆ నేతలంటూవచ్చిన వార్తను తాను తీవ్రంగా ఖండి స్తున్నానని.నాకు నచ్చని ఒకే ఒక పదం సాను భూతేనని ఆయన పేర్కొన్నారు. తాను తెదేపా కోసం 1982 నుంచి 42 సంవత్సరాల పాటు అత్యంత చిత్తశుద్ధితో పని చేసినా, నాది ఏ తప్పు లేకున్నా అవమానకరమైన రీతిలో నన్ను తెదేపా రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శిగా పదవి నుంచి తొలగించి 18 నెలలు దాటినా దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు నన్ను నీచంగా తీవ్రంగా అవమానిం చారని, అందుకే తాను ఆత్మ అభిమానం, ఆత్మ గౌరవం కోసమే తాను వైసీపీలో చేరానన్నారు. తెదేపా అధికారంలోకి వచ్చినా, వైసిపీ ఓటమి చెందినా మరింత విజయ స్ఫూర్తితో ముదుకెళ్తా మన్నారు. ఇక నుంచి తన పయనం వైయస్ జగన్, వై. ఎస్. అవినాష్, వై. ఎస్. కుటుంబం తోనేనని ఆయన స్పష్టం చేశారు. నీతి నిజాయితీ, నిబద్దత,చిత్తశుద్ధితో జీవించిన తాను వైసీపీలో కూడా రెట్టింపు ఉత్సాహంతో అదే స్థాయిలో పనిచేస్తానని, నాకు ఆత్మ అభిమానం, ఆత్మగౌరవమే ముఖ్యమని రెడ్యం తేల్చి చెప్పారు.


# బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**కడప సూర్య వాస్తవం బ్యూరో:**కడప నగరం మత సామరస్యానికి ప్రతీక అని, ఈ నెల 17 న బక్రీద్ పండుగను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంత వాతారణంలో సంతోషంగా జరుపుకోవాలని కడప డిఎస్పీ ఎం.డి షరీఫ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఏదైనా సమస్య వచ్చిన యెడల నోడల్ ఆఫీసర్ కు లేదా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. బక్రీద్ పండుగను అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకుని సోదరభావంతో పండుగను జరుపుకోవాలన్నా రు. సబ్ డివిజన్ పరిధిలో అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టామని డిఎస్పీ తెలిపారు.

# భౌతిక కాయానికి నివాళులుఅర్పించిన ముక్కా వరలక్ష్మి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**రైల్వే కోడూరు సూర్యవాస్తవం :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబుల వారిపల్లి మండలం,మంగళంపల్లి గ్రామంలో కె రాములమ్మ పార్థివ దేహానికి పూల మాల వేసి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి, రైల్వే కోడూరు ఉమ్మడి జనసేన నూతన శాసనసభ్యులు అరవ శ్రీధర్ లు నివాళులు అర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఏ విషయంలో నైనా ఎల్లప్పుడూ అండగా అందుబాటులో ఉంటామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం,జనసేన, బిజెపి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఎమ్మెల్యేను కలిసిన విద్యుత్ ఉద్యోగులు

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం :** రైల్వే కోడూరు మండలం,ముక్కావారిపల్లిలో తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి వారి స్వగృహం నందు టీడీపీ యువ నాయకులు, ఆయన తనయుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి వారిని, రైల్వే కోడూరు నూతనంగా ఎన్నికైన ఉమ్మడి జనసేన శాసనసభ్యులు అరవ శ్రీధర్‌ను కలిసి విద్యుత్ అధికారులు హార్దిక శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది ఎస్ ఈ రమణ , ఈఈ రాజశేఖర్ రెడ్డి , ఏ డి భాస్కర్ రావు, ఏఈ కిరణ్ కుమార్ తదితరులు సాయి వికాస్ రెడ్డిని, నూతన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ను. విద్యుత్ ఉద్యోగులు అందరూ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
ఆదివారం
16 జూన్ 2024



# దగ్గుపాటి మార్క్ పాలన షురూ

- సర్వజన ఆసుపత్రిని ఎంపీతో కలిసి ఆకస్మిక తనిఖీ
- వైద్య సేవలపై ఆరా - ప్రజలకు సరైన వైద్య సేవలు అందించాలి
- ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి.... ఎంపీ అంబిక లక్ష్మీనారాయణ



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ పాలనలో తన మార్క్ చూపిస్తున్నారు. ప్రభుత్వ ప్రక్షాళన విషయంలో తన వైఖరి ఏంటో స్పష్టం చేస్తూ జిల్లాలో తనదైన ముద్రవేసుకోవడానికి అడుగులు వేస్తున్నారు. పూర్తి స్థాయిలో ప్రభుత్వ సర్వజన ఆస్పత్రి లోని వైద్య సేవల విభాగాలపై దృష్టి సారిం చారు. శనివారం నాడు అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మికతనిఖీ నిర్వహిం చరు.



గైనికల్ వార్డులు తిరుగుతు రోగుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటూ వారికి మెరుగైన వైద్యం అందిం చాలని అక్కడ ఉన్న వైద్య సిబ్బందిని ఆదేశించారు. వైద్య సిబ్బందితో మీట ింగ్ నిర్వ హిం చారు. ఆసుపత్రిలో ఎలాంటి సమ స్యలున్నవాటినితక్షణమేతనదృష్టికి తీసుకురావాలని అక్కడు న్నటువంటి సూపరిం టెండెంట్‌కి, మరియు వైద్య అధికారులకు సూచించారు.

# అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న కళాశాలను వెంటనే సీజ్ చేయాలి

ప్రభుత్వా ఆదేశాలకు విరుద్ధంగా నడుపుతున్న నారాయణ, చైతన్య విద్యాసంస్థలు - పుస్తకాలు సీజ్

**అనంతపురం క్రైం ( సూర్యవాస్తవం) :** పి.డి.ఎస్.యుఆధ్వర్యంలోఅనంతపురం నగరం లోని స్థానిక బస్టాండ్ దగ్గర వున్న నారాయణ కళాశాల వద్ద ధర్నా నిర్వహించి ఆర్.ఐ. ఓ ఆధ్వర్యంలో నారాయణ కళాశాలలోని పుస్తకాల రూముని సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్ ,ఐసా రాష్ట్ర అధ్యక్షులు వేమన, పి ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు నరేంద్ర , పిడిఎస్ యు జిల్లా కోశాధికారి బండారు శంకర్ మాట్లాడుతూ నారాయణ విద్యాసంస్థలలో అక్రమంగా ఫీజులను వసూలు చేస్తూ వేల రూపాయలకి పుస్తకాల అమ్ముతున్నారు దీనిపై అనేకసార్లు పలు విద్యార్థి సంఘాలు పలుమార్లు అధికారులతో విన్నవించినపట్టించుకోలేదని ఇష్టాను సారంగా గవర్నమెంట్ జీవోలకు విరుద్ధంగా విద్యాసంస్థలను నడు పుతూ వి ద్యార్థులను వారితల్లిదం డ్రులను ఇబ్బం దులకు గురి చేస్తు న్నాయని ఇంత జరుగుతున్న జిల్లా



విద్యాశాఖ అధికా రులు పట్టించుకోకపోగా పైగా ఆ విద్యాసంస్థలకు బహిరంగంగానే కొమ్ముకాస్తున్న టువంటి పరిస్థితి నారాయణ కళాశాల చోటు చేసుకుంటున్నాయి. కళాశాల రూములో పెట్టిన పాఠ్యపుస్తకాలను 12000/-, నుండి 15000/- అమ్ముకుంటున్నారు. పుస్తకాల పేరుతో, ఫీజుల పేరుతో అక్రమ వసూళ్లుచేస్తున్నటు వంటి నారా యణ విద్యాసంస్థలపై చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని లేకపోతే రాబోయే రోజుల్లో భారీఎత్తులో ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాలు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు

# బక్రీద్ నాడు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టండి

- జిల్లా ఎస్పీ గౌతమిసాలి



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ గౌతమి సాలి ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీ దులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సున్నిత ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. బీట్లు,పెట్రోలింగ్ ముమ్మరం చేయాలన్నారు. అంతే కాకుండా... అన్ని మతాల వారితో పీస్ కమిటీ సమావేశాలు నిర్వహించి పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకరి మనోభావాలు మరొకరు గౌరవించేలా పండుగ సందర్భంగా ఎలాంటి అపోహలకు తావివ్వొద్దని సూచిస్తూ ప్రజలకు తమ స్థాయిలో అవగాహన కల్పించేలా పీస్ కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేయాల న్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘాఉంచాలన్నారు. వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌తో సహా ఏదైనా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ఏవైనా అభ్యంతరకరమైన పోస్ట్ షేర్ చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. జంతు వధశాలల వద్ద నీటి సమస్య పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులను సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలన్నారు.

**జిల్లాలోని ముస్లిం సోదర సోదరీ మణులకు బక్రీద్ శుభాకాంక్షలు :** త్యాగానికి, సహనానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగను శాంతి సామరస్యాలు వెల్లివిరిసేలా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లాలోని ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పర్వదిన శు భాకాంక్షలు తెలియజేశారు.

# సుధమ్మకు అభినందలు తెలియజేసిన రంగసముద్రం పంచాయితీ వైఎస్ఆర్సిపి నాయకులు

**పోరుమామిళ్ల సూర్య వాస్తవం :** బద్వేల్ శాసన సభ్యురాలు ను తన కార్యాలయం నందు సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు డాక్టర్ దాసరి సుధమ్మ ను కలిసి అభినందనలు తెలియజేశారు. రాష్ట్రమంతా ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీచి, కూటమి శాసనసభ్యులు అధిక సంఖ్యలో అత్యంత మెజారిటీతో గెలుపొందిన ఈ తరుణంలో తన మంచితనము, విధేయత, కలుపుగోలుతనముతో కష్టపడే మనస్తత్వంతో మంచి మెజారిటీతో రెండవసారి తిరిగి బద్వేల్ శాసనసభ్యురాలుగా గెలుపొందినందుకు అభినం దిస్తూ, స్వీట్స్ పంచి సంతోషాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుధమ్మ మాట్లాడుతూ బద్వేల్ నియోజకవర్గంలో రంగసముద్రం పంచా యతీకి ప్రత్యేక స్థానం ఉందని కూటమి అభ్యర్థి స్థానికుడు కావడం, కాంగ్రెస్ అభ్యర్థి కూడా ఈ పంచాయతీలోని వ్యక్తి కావడం గమనించదగ్గ విషయ మని, అయినాకూడామీ అందరి సహాయ సహకారాలతో487ఓట్ల మెజారి



టీని సాధించటం చాలా గొప్ప విషయమని మీ అందరిసమిష్టి కృషి వల్లే ఇది సాధ్యమైందని హర్షం వ్యక్తం చేశారు. ఈ ఐదు సంవత్సరాలు కార్యకర్త లకు అండగా ఉంటామని ఎటువంటి పరిస్థితులు ఎదురు అయినా ధైర్యంగా ఎదుర్కోవాలని రాబోయే 2029 ఎలక్షన్లో తిరిగి జగన్మోహన్ రెడ్డి అండగా ఉండి ఆయనను ముఖ్యమంత్రిగా చేసు కోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పి టిసి ముత్యాల ప్రసాద్, ఎంపీటీసీలు మహబూబ్ పీరా, జల్లి చెంద్రాయుడు, యువజన నాయకులు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, రుద్రవరం నాగేంద్రప్రసాద్, తులసిసురేష్‌బాబు,చాపాటినారాయణరెడ్డి, పాల కొలనురామసుబ్బారెడ్డి,ఇండ్ల శ్రీరామ్ రెడ్డి, అబ్దుల్ ఖాదర్,మొపూరివెంకటసుబ్బయ్య,మాల కొండ య్య,దుర్గంసుబ్బయ్య,కేశవ,బాల నరసిం హాచారి, సిద్ధమూర్తి రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యంతో బక్రీద్‌ను జరుపుకోవాలి

- అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
- నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్



**అనంతపురం క్రైం (సూర్యవాస్తవం):** మతసామరస్యంతో బక్రీద్ ను జరుపుకోవాలని, ఇందుకోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ ఆదేశించారు. శనివారం అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్లో బక్రీద్ పండుగ సందర్భంగా అధికారులతో నగరపాలక సంస్థ కమిషనర్ సమావేశం నిర్వహించారు.- ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగను మత సామరస్యానికి చిహ్నంగా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి ఈద్గాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అక్కడ నీటివసతి, మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని, హెల్త్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. కబేళాలలో గోవులను వధించరాదన్నారు. వేరే జంతువులు అనగా మేక, పొట్టేలు, గొర్రెలు లాంటివి వధించవచ్చని, ఈద్గాలలో శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త పదార్థాలను డస్ట్ బిన్లలో వేయాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రతి ఈద్గాలలో జనాభా ప్రాతిపదికన సిబ్బందిని కేటాయించాలని, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ఈద్గాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. జిల్లా మైనార్టీ సంక్షేమ సంక్షేమ శాఖ అధికారి అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని అన్ని రకాల ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ముస్లిం సోదరులు సంతోషంగా బక్రీద్ పండుగ జరుపుకోవాలని హృదయ పూర్వకంగా బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి జి.రామసుబ్బా రెడ్డి, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ వై.సుబ్రమణ్యం, డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు ప్రతాప్ కుమార్, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ బి.మీనాక్షి, అనంతపురము డిప్యూటీ తహశీల్దార్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పూల బొకేలు వద్దు... నోటు పుస్తకాలు ముద్దు

- బొకేలు ,శాలువాలు వద్దు, నోట్ బుక్స్ స్టేషనరీ ఇవ్వండి....అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే, ఎంపీ



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** నాయకులను కలిసేటప్పుడు పూల దండలు. పూల బోకేలు,శాలువలు తీసుకువస్తున్నారు. దీంతో అవి అలా తీసుకుని ఇలా పడేయడం తప్ప వాటి వల్ల ప్రయోజనం మాత్రం ఉండదు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎంపి అంబిక లక్ష్మీనారాయణ బోకేలు పూలదండలపై ఓ నిర్ణయం తీసుకున్నారు. వారిని కలిసే వాళ్లు ,అభినందించేవాళ్లు పూలబోకేలు, దండలు తేకుండా కట్టడి చేశారు. వాటికి బదులు విద్యార్థులకు ఉపయోగపడేలా నోట్ పుస్తకాలు తేవాలని కార్యకర్తలకు సూచించారు. దీంతో సాలార్ భాష యువసేన ఆధ్వర్యంలో నోటు పుస్తకాలు తీసుకుని వచ్చి ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేస్తూ వాటిని ప్రభుత్వ పాఠశాలల్లో ఇవ్వడం ద్వార పేద, మధ్య తరగతి విద్యార్థులకు ఉపయోగపడతాయని ఇలాంటి సమాజ హిత కార్యక్రమం చేపట్టడం ద్వారా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎమ్ ఎమ్ మెహబూబ్ భాష, దాదు, సాదిక్, ఫారుక్ భాష తదితరులు పాల్గొన్నారు



## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఆర్థిక సహాయం



**పామిడి సూర్యన్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరుజయరాం. ఈశ్వర్ ఆదేశాల మేరకు శనివారం పామిడి మండలం పోగురూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం కార్యకర్త లక్ష్మీ నారాయణ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జయరాం యువ నాయకుడుఈశ్వర్ఆదేశాలమేరకు పామిడి పట్టణంలో ఉన్నటువంటి ఆర్ఆర్ రమేష్చేతులుమీదుగ5000రూపాయలుఆర్థికసహాయంఅందించారు అనంతరంకుటుంబసభ్యులతోమాట్లాడుతూమీరెవరుఅధైర్యపడకండిపార్టీ అండగా ఉండిఎల్లప్పుడుమీకుగుమ్మలూరుజయరాం కుటుంబం అండగా ఉంటుందని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ధనుంజయ నీలూరు వెంకటేష్ నాగ ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు

## శ్రీ శ్రీ శ్రీ మద్వీరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి విరాళం



**రైల్వే కోడూరు (సూర్యవాస్తవం) :** ఉమ్మడి వైయస్ ఆర్ జిల్లాలోని పాత కడపకుచెందినమద్దికశ్రీకాంతరెడ్డి, సునంద దంపతులు వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణమునకు ఐదు లక్షల నూట పదహారు రూపాయలు విరాళంగా అందజేశారు.రైల్వే కోడూరు నియోజకవర్గంలోని చిట్వేలి మండలం కంప సముద్రం గ్రామ పంచాయతీలో భారీ వ్యయంతో నిర్మిస్తున్న శ్రీ మద్వీరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయానికి స్వామి వారికి భక్తితో శుక్రవారం భారీస్థాయిలో 5 లక్షల నూట పదహారు రూపాయలు ఆలయం నిర్మాణానికి విరాళాన్ని ఘనంగా అందజేశారు. జిల్లాలో ఇంకాఎవరైన వీరబ్రహ్మేంద్ర ఆలయమునకు చందాలు ఇవ్వదలచిన వారు అలాగే మిత్రులందరూ మీకు తెలిసిన వాళ్ళకు గుడి గురించి వివరించి మీ వంతు బాధ్యతగా చందాలు వసూలు చెయ్యాలని ఆలయ ధర్మకర్త కట్టారామ్మోహన్ నాయుడు ఉమ్మడి జిల్లాలోని,వీర బ్రహ్మేంద్ర స్వామి మీద భక్తి ఉన్న ప్రజలందరిని కోరారు.

## ఎర్ర తోటి బాబు పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు (సూర్య వాస్తవం):** రైల్వే కోడూరు మండలంలో అంబేద్కర్ నగర్ నందు అకస్మాత్తుగా మరణించిన ఎర్రతోటి బాల సిద్ధాజీరావు అలియాస్ బాబు పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని మాజీశాసనసభ్యులు కొరముట్ల శ్రీని వాసులు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ మృతుడు స్నేహశీలి , హృదయ శీలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజగోపాల్, రాజేంద్ర, సిద్దయ్య,కన్నా, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ రంగ సంస్థను కాపాడండి

రూపానంద రెడ్డితో మాట్లాడుతున్న ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు తుమ్మల రాధాకృష్ణ, కార్యదర్శి జ్యోతి చిన్నయ్య,



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రైల్వే కోడూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డి నివాసంలోతుమ్మల రాధాకృష్ణ ,జ్యోతి చిన్నయ్య కలిసి ఏపీఎండిసి సమస్యలును ఆయన దృష్టికి తీసుకుపోయారుప్రపంచ ప్రఖ్యాతి గాంచిన బెరైటీస్ ఎగుమతుల్లో ప్రథమ స్థానంలో ఉన్న ఏపీఎండీసీ సంస్థ ప్రస్తుతం ఇబ్బంది పరిస్థితుల్లో ఉందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతుగా ఏపీఎండిసి సంస్థను అప్పటి ఎండిగా ఉన్న వెంకట్ రెడ్డి వారితో కొంతమంది అధికారులు కలిసి సంస్థ అభివృద్ధికి కార్మికుల అభివృద్ధికి దోహదపడాల్సింది పోయి సంస్థను కార్మికులను గాలికి వదిలేసి వేలకోట్ల రూపాయలు అప్పులంగా వైసీపీ ప్రభుత్వానికి బానిసలుగా అధికారులు మారి ఏపీఎండిసి భవిష్యత్తును కనుమరుగయ్యే విధంగా చేశారు. మంగంపేట వెరైటీస్ లో ముగ్గురాయ దొంగలు కొన్ని టన్నులు ఏ గ్రేడ్ ముగ్గురాయిని అక్రమంగా తరలించారు దీనిపై విజిలెన్స్ అధికారులు విచారణ చేసిన ఆ నివేదికను కొందరు అధికారులు తొక్కిపెట్టి అవినీతికి పాల్పడిన అధికారులపై తాత్కాలికంగా వేటివేసి తర్వాత విధుల్లోకి తీసుకొని ఇతర రాష్ట్రానికి బదిలీ చేశారు కీలకమైన రికార్డులను మాయం చేసేందుకు ప్రస్తుతం ప్రయత్నాలు జరుగుతూ ఉన్నాయని అన్నారు. ఏపీఎండిసి ముగ్గురాయ డంపింగ్ యార్డులో అవినీతి అధికారులు సిబ్బంది అధికార పార్టీ నాయకులు సహకారంతో సుమారు 1000 లారీల్లో ఏ గ్రేడు ముగ్గురాయిని ఒక కంపెనీకి తరలించారు. ఈ సంఘటనపై అప్పట్లో రాష్ట్రములో కలకలం రేగింది వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంగంపేటలో అనేక అక్రమాల చోటుచేసుకున్నాయని అన్నారు. వైసిపి అధికారం లోకి వచ్చిన తర్వాత 350 మందికి ఉద్యోగాలు ఇచ్చారు. ఎన్నికల కోడ్ ఉండగానే పాత తేదీలు డేట్ వేసి 25 మందికి ఉద్యోగాలు ఇచ్చారు అనిఅన్నారు.ఏపీఎండిసి ద్వారా ఇసుక ముగ్గురాళు తదితరులను అక్రమంగా తరలించుకుని వైసిపి నాయకులు కోట్లు రూపాయలు సంపాదించుకున్నారని గతంలో వైసిపి నాయకులు ఏపీఎండిసి కంపెనీకి కోట్లు రూపాయలు అప్పు ఉన్న ఆ డబ్బు అంతా వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ డబ్బులు మొత్తం మాఫీ చేసి కార్మికులకు ద్రోహం చేశారని ప్రస్తుతం అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ఏపీ ఎంపీసీ సంస్థను అందులో పని చేస్తున్న కార్మికుల భవిష్యత్తు అంధకారంలో పడుతుందని కార్మికులను ఏపీఎండిసి సంస్థలు కాపాడి అవినీతిపరమైన అధికారులను శిక్షించే విధంగా తెలుగుదేశం పార్టీ అడుగులు వేస్తుందని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆకర్షిస్తుందని టిడిపి ఇన్చార్జి, ముక్కా రూపానంద రెడ్డి తో చర్చించారు.

# ఆధునిక సాహిత్య మార్గదర్శి శ్రీశ్రీ



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఆధునిక సాహిత్య మార్గదర్శి శ్రీ శ్రీ అని కడప జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీ శ్రీ 41వ వర్ధంతి సందర్భంగా ఆయనకు నివాళి ఘటిస్తూ, శ్రీ శ్రీ మహాప్రస్థానం రచనలతో నూతన వరవడిని సృష్టించాలనిఆకవిత్వం ఎందరికో స్ఫూర్తిదాయకమైందని తెలి పారు. తిక్కనవేమనగురజాడలనుప్రజాకవిగా పేర్కొన్న శ్రీ శ్రీ ఆధునిక యువకర్తగానిలిచిపోయారఆయన అన్నారు. సినీ పరిశ్రమలో ఎన్నోఆణిముత్యాలులాంటిపాటలను అందించి తెలుగు సినిమా ఖ్యాతినిజాతీయస్థాయికితీసుకుపోయారనికొనియాడారు. ఆధునికకవిత్వదశదిశనుమార్చినశ్రీశ్రీనేటికవులకు ప్రాతస్మరణీయుడని ఆయన వర్ధంతి సందర్భంగా అంజలి ఘటించారు.

# రాయల సీమ సమస్యల పరిష్కారం కోసం ఏకమవ్వాలి



**పులివెందుల అర్బన్ సూర్యవాస్తవం :** రాయలసీమ సమస్యల పరిష్కారం కోసంఅందరూఏకమవ్వాలని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాపన్న రాయల్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజిత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో పది సంవత్సరాలుగా విభజన హామీలు ఏ ఒక్కటీ అమలు కాలేదన్నారు. .కడప ఉక్కు పరిశ్రమకు ఇరువురు ముఖ్యమంత్రులు శంకుస్థాపన చేసినా నిర్మాణం పూర్తి కాలేదన్నారు. . రైల్వే జోన్ గుంతకల్లు లో ఏర్పాటు చేయకుండా విశాఖ లో ఏర్పాటు చేశారని అలాగే ఎయిమ్స్ని అనంతపురం లో ఏర్పాటు చేయకుండా మంగ ళగిరికి తరలించారని తెలిపారు. రాజధాని, హైకోర్టునుఏకపక్షంగా అమరావతిలో ఏర్పాటుచేశారన్నారు.ఆనాడు 2014 లోతెలుగు దేశం పార్టీకి 22 అసెంబ్లీ సీట్లు రాయలసీమలో వచ్చాయని ఆనాడు హైకోర్టు ను కర్నూలు లో పెట్టాలిఅని న్యాయవాదులు అడిగినా పెట్ట కుండా అమరావతిలో నే పెట్టడం జరిగిందన్నారు. మరి నేడు అదే రాయలసీమలో 45 అసెంబ్లీ సీట్లు వచ్చాయని నేడు కర్నూలు లో హైకోర్టు ను ఏర్పాటు చేయాలి శ్రీ బాగ్ ఒప్పందం ప్రకారం హైకోర్టు రాయలసీమహక్కు . సిద్దేశ్వరం కమ్ బ్రిడ్జికంబ్యారేజినిర్మాణం చేపట్టాలన్నారు.కియాపరిశ్రమను రాయలసీమఉద్యమకారులుగా స్వాగతించామన్నారు.రాయలసీమలోని అందరూ రాజకీయ నాయ కులు మేధావులు అన్ని సంఘాల నాయకులు మన రాయలసీమ సాధన కోసం అందరూ ఏకం కావాలని కోరారు

# ప్రభుత్వ పాఠశాలలు - ప్రగతికి నిలయాలు





**సిద్దవటం సూర్య వాస్తవం** : ప్రభుత్వ పాఠశాలలు ప్రగతికి నిలయాలని, మీ పిల్లల భవిష్యత్తుకు పునాదులని తెలుపుతూ సిద్దవటం మండలంలోని భాకరాపేటలోని 11వ బెటాలియన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పల్లె పల్లెకు తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కలిసి ఈ సంవత్సరం నుండి తమ పాఠశాల హై స్కూల్ ప్లస్ అయ్యిందని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరము తరగతులు నిర్వహిస్తామని తెలిపారు. తమ పిల్లలను కాలేజీలో చేర్పించాలని కోరారు. అంతేకాకుండా ఈ పాఠశాల పీఎం శ్రీయోజన కింద ఎంపిక అయినదని భవిష్యత్తులో అనేక రకాల వసతులు, సౌకర్యాలు (సైన్స్ ల్యాబ్స్, లైబ్రరీ, మంచి ఆట స్థలము, అదనపు తరగతి గదులు) కల్పించబడ తాయని తెలియజేశారు. గత సంవత్సరం తమ పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణతను సాధించారని తెలియజేశారు. శిరీష అనే ఎనిమిదవ తరగతి విద్యార్థిని సైన్స్ ఫెయిర్లో తమ పాఠశాల నుండి సౌత్ జోన్ సైన్స్ ఫెయిర్ స్థాయికి వెళ్లిందని తెలిపారు. తమ పాఠశాలలో ప్రతి తరగతి గదిలో ఐ.ఎఫ్.పి ప్యానల్స్ను, కంప్యూటర్స్ను, టీవీలను ఉపయోగిస్తూఅధునాతనమైనపద్ధతిలో నిష్ణాతులైనటువంటిఉపాధ్యాయులచేవిద్యాబోధన జరుగుతుందన్నారు.సాధారణసబ్జెక్టులతోపాటు డ్రాయింగ్, ఆటోమోటివ్, రీటైల్ బిజినెస్ కోర్స్ లాంటి వృత్తివిద్యా కోర్సులలో కూడా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. కాబట్టి తమ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించి వాటిని బలోపేతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సమీర్ బాష, రవిశంకర్, నరసింహులు, రామసుబ్బారెడ్డి, పోతులూరయ్య, విజయశ్రీ రాజమ్మ, పరమేశ్వరి, సుజాత తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పత్తికొండ లో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు

– అధిక ఫీజులని అరికట్టడంలో మండల విద్యాశాఖ అధికారులు విఫలం....




**పత్తికొండ సూర్య వాస్తవం :** పత్తికొండ మండల విద్యాశాఖ అధికారులు నిద్ర మబ్బు వదిలి అధిక ఫీజుల మీద పాఠ్యపుస్తకాలు అమ్మేటువంటి పాఠశాలల మీద చర్యలు తీసుకోకపోతే చూస్తూ ఊరుకోమని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డీ.సోమన్న హెచ్చరించారు.మండలంలో బీసీ బాలుర, బాలికల హాస్టల్లను ఏర్పాటు చేయాలి ఎస్సీ ఎస్టీ హాస్టల్లో మౌలిక వసతులు కలిపించి సీట్ల కోటాను పెంచాలనీ శనివారం అఖిల భారత విద్యార్థి సమాఖ్య పత్తికొండ మండల ముఖ్య నాయకుల సమావేశం స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న పాల్గొన్నారు ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు డి సోమన్న జిల్లా ఉపాధ్యక్షులు డోంగ్రి అల్తాఫ్ మాట్లాడుతూ పత్తికొండ మండలంలో రేకుల షెడ్లలో చిన్నచిన్న రూములలో పాఠశాలలు నిర్వహిస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ వేలకవేలు ఫీజులు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఇంత వసూలు చేస్తా ఉన్న మండల విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోక పోవడం సిగ్గు చేటు అయినటువంటి విషయమని తక్షణమే అధిక ఫీజులని అరికట్టేం దుకు తగు చర్యలు చేపట్టాలని పాఠ్యపుస్తకాలు అమ్ముతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి విద్యాసంస్థలను గుర్తింపు రద్దు చేయాలని లేని పరిస్థితుల్లో ఏఐఎస్ఎఫ్ గా పెద్ద ఎత్తున ఎంఈఓ ఆఫీస్ ముందర ఉద్యమిస్తామన్నారు. అదేవిధంగా పత్తికొండ మండలంలో ఒక నియోజకవర్గమైన కూడా ఇప్పటివరకు చదువుకునేటువంటి విద్యార్థులకు కనీసం హాస్టల్ వసతికూడా కల్పించలేకపోవడం రాష్ట్ర ప్రభుత్వాల దౌర్భాగ్యమని పత్తికొండ నియోజకవర్గంలో బిసి బాలుర బాలికల హాస్టల్ లను ఏర్పాటు చేయాలని వాటితో పాటు ఎస్సీ ఎస్టీ ఉన్నటువంటి హాస్టల్లో మౌలిక వస్తువులు కల్పించి అదనపు సీట్లు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలకు పూనుకుంటామని వారు హెచ్చరించారు. ఈ ఉద్యమంలో నియోజకవర్గంలోని ఎమ్మెల్యేలతో పాటు అందరిని కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకపోతా మని విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల మండల కార్యదర్శి శివ. అహ్మద్.వినోదు,మాభాష,వలి,షాకీర్, పాల్గొన్నారు.

# 108 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్న టిడిపి నాయకులు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల విడుదలైన సార్వత్రిక ఫలితాలలో టిడిపి, జనసేన, బీజేపీల కూటమి విజయం సాధించడంతో శనివారం స్థానిక పెన్నా నది తీరంలో అయ్యప్ప స్వామి దేవస్థానం సమీపంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం నందు టీడీపీ యువ నాయకులు సారథి నాయుడు గతంలో అనుకున్న విధంగా 108 టెంకాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్ నాయుడు అఖండమైన మెజార్టీతో గెలవడంతో పాటు, టిడిపి, బిజెపి,జనసేనకూటమిరాష్ట్రంలోఅత్యధికంగా164స్థానాలుకైవసం చేసుకోవడంఆనందకరమనిసారథి నాయుడు తెలిపారు. రాష్ట్రంలో రానున్న కాలంలో సకాలంలోవర్షాలుకురవాలని,రాష్ట్రప్రజలుసంతోషంగాఉండాలని కోరుకుంటున్నట్లువారుతెలిపారు.తెలుగుదేశం పార్టీనాయకులు చరణ్ నాయుడు, జయ నాయుడు, మధుసూదన్ నాయుడు, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా విద్యా సామాగ్రి పంపిణీ



**దువ్వూరు, సూర్యవాస్తవం :** విద్యార్థినీ విద్యార్థులు బాగా కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదిగి సొంత ఊరికి, చదువుతున్న పాఠశాలకు, మంచి పేరు తీసుకురావాలని మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ పేర్కొన్నారు. శనివారంమండల పరిధిలోని గొల్లపల్లె గ్రామంలోని పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఆత్మబంధు సేవాసమితి ఆధ్వర్యంలో 28 మంది విద్యార్థినీ విద్యార్థులకు విద్యాసామాగ్రిని అందించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులుకష్టపడిచదివి మంచి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. మీ స్వగ్రామునకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు .అలాగే ఆత్మబంధు సేవా సమితి వారికి ఎంఈఓ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వృద్ధునికి అంత్యక్రియలు నిర్వహించిన మేఐహెల్ప్‌యు ఫౌండేషన్ సభ్యులు

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** పట్టణంలోని శ్రీ అమ్మ నాన్న వృద్ధాశ్రమంలో నివాసం ఉంటున్న వంటేరు నారాయణ(83) అనే వృద్ధుడు అనారోగ్యం చేత శుక్రవారం చనిపోవడంతో అంతిమ సంస్కరణలు చేయడానికి ఎవరు ముందుకు రాకపోవడంతో శ్రీ అమ్మ నాన్న వృద్ధాశ్రమం నిర్వాహకులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఛైర్మన్ మోరే లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందించి శనివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ట్రేజరర్ భార్గవ్ సాయి, టౌన్ ప్రెసిడెంట్ సుబహన్ ,వైస్ ప్రెసిడెంట్ మునేంద్ర కృపా అగ్ని షరూన్ ట్రస్ట్ సభ్యులు పాపి శెట్టి వెంకట లక్ష్మమ్మ,సుమన్ బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# కడప జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా శారద బాధ్యతలు స్వీకరణ



**కడప సూర్యవాస్తవం :** కడప జిల్లా జడ్పీ ఛైర్మన్‌గా శారద శనివారం బాధ్య తలు స్వీకరించారు. ఇంతకుముందు ఉన్న జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యేగా ఎన్నికైన నేపథ్యంలో ఆయన తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. దీంతో వైస్ ఛైర్మన్ గా ఉన్న శారద పూర్తి స్థాయిలో జడ్పీ ఛైర్మన్‌గా బాధ్యతలు తీసుకున్నారు. రానున్న రోజుల్లో కడప జిల్లా ప్రగతికి తన వంతుగా చేయూతనిస్తానని, జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఆమె పేర్కొన్నారు.

# రక్త పరీక్షలు చేయు కిట్లు సరఫరా

సబ్ – యూనిట్ అధికారి: సిద్ధయ్య

**వేంపల్లి ప్రతినిధి సూర్యవాస్తవం :** పులివెందుల సబ్ యూనిట్ పరిధిలోనీ తాళ్లపల్లె, వేముల, నల్లపురెడ్డిపల్లె, లింగాల, బిదినంచెర్ల, సింహాద్రిపురం, కోవరంగుట్టపల్లె, తొండురు, సంతకొవ్వురు ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలకు నగరిగుట్ట, బాకారపురం అర్బన్ హెల్త్ సెంటర్ లకు మలేరియా నిర్ధారణ చేయి పరీక్షల కిట్లు, డెంగ్యూ నిర్ధారణ చేయి పరీక్షల కిట్లు, దోమల నివారణ కుసైపనోత్రిన్,లార్వానివారణకొరకుఅబేట్, బి.టీ.ఐ పారాసిటమాల్, మాత్రలు, జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ ఆదేశాల మేరకు అందజేయడమైనది, సబ్– యూనిట్ అధికారి సిద్ధయ్య మట్లాడుతూ గత పది రోజుల నుండి వర్షాలు పడుతున్నాయి కాబట్టి ముందు జాగ్రత్తలు చర్యలుగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మలేరియా, డెంగ్యూ, లార్వా నివారణ, దోమలనివారణకుచర్యలకుసంబంచినమందులు,రసాయనాలు అందుబాటులో ఉంచడం జరిగినది అని, ఎవ్వరికైనా జ్వరం వచ్చినట్లు అయితే ప్రతి ఆశా కార్యకర్తవద్దమలేరియానిర్ధారణచేయించుకోవాలని, డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు ప్రతీయం.ఎల్.హెచ్.పి.లోవద్దఅందుబాటులోఉన్నాయి.అనిసిద్ధయ్య అన్నారు.



# ఫ్యాక్షన్ జిల్లా కాదు.. రక్తదాతల జిల్లాగా కడపను మార్చాలి

కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి

**కడప సూర్య వాస్తవం :** కడప జిల్లాను ఫ్యాక్షన్ జిల్లాగా కాదని రక్తదాతల జిల్లాగా మార్చాలని కడప నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి పిలుపునిచ్చారు. కడప నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ యందు పి.ఎస్ ఇంజనీరింగ్ బిల్డర్ అధినేత ఇంతియా అహ్మద్ ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం శుభ సందర్భంగా మెగా వైద్య శిబిరం, కడపలో ఉండే రక్త దాతలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి, కడప జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ యువకులు చెడు బారిన పడకుండా సామాజిక సేవలు చేయాలని కడప నగరంలో రక్త కొరత లేకుండా చూడాలని తెలిపినారు సం యుక్తంగా నిర్వహించిన కేకేఆర్ తారీక్ అలీని వారు అభినందించినారు యువకులు ఈయనకి స్ఫూర్తి తీసుకొని ప్రతి ఒక్క యువత మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని కేకేఆర్ సంస్థ చేయాలని తెలిపారు. జెకె జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులకు తెలుగు దేశం నాయకులు లయన్ పటాన్ ఖాదర్బాషాకి బొకే ఇచ్చి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం రాష్ట్ర మైనారిటీ ఉపాధ్యక్షులు జిలాని భాష నగర ఉపాధ్యక్షుడు పఠాన్ మన్సూర్ అలీ ఖాన్, తెలుగుదేశం ముస్లిం మైనారిటీ నాయకుడు అప్సర్ ఖాన్, జావీద్, జన వికాస్, సేవా సమితి వ్యవస్థాపకులు ఎస్.ఎం.డి తాహిర్, రెడ్ క్రాస్ సిబ్బంది, తెలుగు దేశం నాయకులు పాల్గొన్నారు.



# త్యాగనిరతిని" దానగుణాన్ని నేర్పే పండుగ

# "ఈదుల్ అజ్హా" బక్రీద్ పండుగ

**సూర్య వాస్తవం ప్రత్యేక ప్రతినిధి :** త్యాగాలకు ప్రతీక దానగుణం పెంపొందిచే పండుగ "బక్రీద్""ఈదుల్ అజ్హా"పవిత్రత దాని ప్రయోజనాల గురించి రాష్ట్రమైనార్టీ నాయకులు యన్.ఆరీఫ్ అలి సూర్య వాస్తవంతో పంచుకున్నారు. ఈ సందర్భంగా బక్రీద్ పండుగ సగటు మనిషిలో దానగుణాన్ని,మాటమీద కట్టుబడి వుండటం, దైవ మార్గంలో ఎటువంటి త్యాగాలకైనా వెనుకడుగు వేయకుండా ముందుకు సాగడం నేర్పుతుందని పేర్కొన్నారు. సమాజంలో ఎంతో మందికి ఆదర్శంగా. తీర్చిదిద్దే పండుగ బక్రీద్. "హజరత్ ఇబ్రాహీం అలైహిస్సలాతు వస్సలాం" గారి సున్నత్ పద్ధతి ఖుర్బాని దాని కొనసాగింపు చివరి ప్రవక్త ముహమ్మద్ సొల్లెల్లాహు అలైహి వసల్లెమ్ గారు అల్లాహ్ ఆదేశంతో ప్రతి ముస్లిం ఎవరైతే ఆర్థిక స్థోమత"సాహిబే ఇస్తెతాత్" కలిగి వుంటారొ అటు వంటి ప్రతి ముస్లిం పై ఖుర్బాని "వాజిబ్"ఖచ్చితంగా పాటించవలసిన అల్లాహ్ ఆదేశం. బక్రీద్ పండుగలో పవిత్ర యాత్ర "హజ్" మరియు "ఖుర్బాని" రెండు ముఖ్యమైన ప్రార్థనలు. హజ్ యాత్ర కొసం సౌదీలోని పవిత్ర మక్కా మరియు మదీన నగరాలకు వెళుతారని కాని ఖుర్బాని కొసం ఎక్కడికీ వెళ్ళే అవసరం లేకుండా తమనివాస స్తలాలలొ చేసుకుంటారు. పండుగంటే కేవలం కొత్త బట్టలేసుకొని మంచి వంట కాలు చేసి జంతువుల ఖుర్బాని ఇవ్వడం మాత్రమే కాదు. ఈ పండుగ ద్వారా మనిషిలో త్యాగ గుణం పెంపొందించడం ముఖ్య ఉద్దేశం. భగవం తుని ఆదేశానుగుణం మనిషి తనకిష్టమయిన ప్రీతి పాత్రమైనవాటినిత్యాగం చేయాలి అలాగే తనలోని చెడునుత్యజించే గుణం అలవరచు కోవాలి. బక్రీద్ పండుగ సందర్భంగా చేసే ఖుర్బాని గురించి దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలకు కులమతాల కతీతంగా జరిగే ఆర్థిక లాభం చేకూరుతుంది. అదే సమయంలో కొంతమంది మంది మతఛాందవాదులు తమ రాజకీయ మనుగడ కొసం కొన్ని అనవసరమైన అవాస్తవమైన అపోహలు సృష్టించడం జరుగుతుందని వాటి వాస్తవాలను వివరించి వాటిని నిర్వీర్యం చేయాలని పిలుపునిచ్చారు.

## "బక్రీద్" సందర్భంగా రైతులకు, పేదప్రజలకు కలిగే ఆర్థిక ప్రయోజనాలు..

– సుమారు ఖుర్బాని జంతువుల విక్రయాలద్వార, పేద రైతులకు యేటా ఏడు లక్షల యాభై వేల కోట్ల రూపాయలకు పైగా లబ్ది.

-ముప్పై లక్షల రైతులకు ప్రతి సంవత్సరం జీవనోపాధి. సగటు. ఒక్కొరైతు. పది మేకలు పెంచి అమ్మితే ఒక్కొక్కటి కనీసం25,000 రూపాయలకు విక్రయిస్తే ఒక్కొ రైతుకు రెండు లక్షల యాభై వేల రూపాయలు ఆ ప్రకారం ప్రతినెల 20 వేల రూపాయలు. ఇక రైతు ఆత్మహత్య చేసుకునే దౌర్భాగ్యం వుండదు...పరోక్షంగా వారపు సంతల ద్వారా రైతులకు. దలారులకు ,చిల్లర వ్యాపారులకు,కటిక వృత్తితొ జీవనోపాధి జరుపుకునే వారికి. జంతువుల చర్మాల వ్యాపారులు .లెదర్ ఇండస్ట్రీ ఇలా చెప్పుకుంటూ పోతే దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా కనీసం పది లక్షల కోట్ల రూపాయల టర్నోవర్ ద్వారా లబ్ది చేకూరుతుంది..అత్యధికశాతం రైతాంగం హిందూ సొదరులే లబ్ది పొందుతారు.వీటన్నికి తోడుగా ప్రభుత్వాలు ప్రోత్సాహం అందిస్తే రైతులకు మేలు జరుగుతుంది. కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయ లబ్ధి, ఓట్ల కోసం పనికి రాని రాయతీలు . విగ్రహాల ఏర్పాట్లు.ప్రచార ఆర్భాటం కొసం వేల కోట్ల రూపాయలు వృధా చేసుతున్నారు దానికి బదులు ప్రతి సంవత్సరం దేశ వ్యాప్తంగా 30 లక్షలమంది రైతుకుటుంబాలకు ఒక్కొక్కరికి 10 మేక లేదా గొర్రెపిల్లలను వుచితంగా లేదా సబ్సిడీ రూపంలో చేయూతనిస్తే రైతులు ఆర్థికంగా నిలదొక్కుకొని. దేశం అభివృద్ధి పథంలో ముందుకెళ్ళడానికి సహాయపడు తారు. దేశానికి వెన్నుముక .అన్నం పెట్టే అన్నదాతలు . అప్పుల వూబిలొ పడి ఆకలి చావులు ఆత్మహత్యలు చేసుకొకుండా కొంత మేరకైనా ఆపగలం..అందుకు బక్రీద్ పండుగ తోడ్పాటునిస్తుంది.

## ఇక అపోహలు .. వాటి వాస్తవాలు..

ఇలాంటి పండుగను కూడా తమ స్వార్థ రాజకీయలబ్ది కోసం వాడుకునే క్రమంలో లేని పోని అపోహలు సృష్టించడం జరుగుతోంది. గోవధ నిషేధం పూర్తిగా అమలు చేయాలి అని కోరుకునే వారిలో మొట్టమొదటి సంస్థ. ప్రపంచంలోనే ప్రసిద్ధిగాంచిన ఆమోదించబడ్డ సంస్థ మన దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసి ధార్మిక సంస్థ "దారుల్ ఉలూమ్ దేవ్ బంద్" మరియు "జమియతే ఉలెమా -ఏ- హింద్" బక్రీద్ సందర్భంగా ఎవరూ ఆవులను ఖుర్బాని ఇవ్వరాదని "ఫత్వా" జారీ చేయడం జరిగింది. ఇతర మతస్తుల మనోభావాలను గౌరవించాలని వారు పూజించే ఆరాధించే వాటిని ఖుర్బాని ఇవ్వకూడదని ఫత్వాలో వివరించడం జరిగిందని అప్పటి నుండి ఏ ముస్లిం ఆవును ఖుర్బాని ఇవ్వడం లేదు అనేది వాస్తవం. కానీ కొంత మంది దీనికి భిన్నంగా అనుమతి పొందిన ఇతర జంతువులు ఎద్దులు. ఒంటెలను బలవంతంగా. లాక్కోవడం వాటిని గోశాలకు తరలించి గోరక్షకుల ముసుగులో గోభక్షకులుగా తయారై గోప్యంగా రాత్రికి రాత్తి కబేళాకు తరలించి లక్షలు దోచుకొవడం జరుగుతోందనేది అక్షర సత్యం. దీని ద్వారా నష్టపొయేది పేద రైతులు .వ్యవసాయానికి పనికిరాని . పాలు ఇవ్వలేని జంతువులను పొషించలేక కళ్ళముందు వాటి చావు చూడలేక ఆర్థిక పరిస్థితులు సహకరించక, రైతులు వాటిని విక్రయిస్తున్నారు. దీనికి ప్రభుత్వాలు ప్రత్యాన్మయం చూపాల్సింది పోయి వారే మతఛాందస ఉన్మాదులను రెచ్చగొట్టి రైతుల కడుపుకొట్టడమే కాక మతపరమైన విద్వేషాలు సృష్టించడం జరుగుతోంది . వాస్తవానికి మన దేశంలో వున్న బీఫ్ ఎగుమతి దారులలో ప్రముఖమైన అతి పెద్ద స్లాటర్హౌస్ కబేళాలు అన్నీ బీజేపీ సంబంధిత హిందువులవే అన్న విషయం వాస్తవం చాలామంది ప్రజలకు తెలియదు. అందులొ ముఖ్యమైనవి అల్ కబీర్. అల్ అనామ్.ఇలా చెప్పుకుంటూ పోతే చాలా వున్నాయి. స్వయానా దేశ ప్రధాని ఒక సభలో గర్వంగా చెప్పారు ఏషియాలొనే బీఫ్ ఎక్స్పోర్టులో మన దేశం ముందు వరుసలో వుందని...ప్రభుత్వాలు ఒకపక్క గోవధనిషేదం పేరుతొ అమాయక హిందూ యువత ను రెచ్చగొట్టి ఇంకొ వైపు వారి అనుచరులతొ విదేశాలకు ఎగుమతి చేయించి రూ.కోట్లు గడించడం జరుగుతోంది...చివరిగా వీరి ప్రవర్తన ఎలావుందంటే ఒక వైపు పొగత్రాగటం ప్రాణానికి హానికరమని. మద్యం సేవించడం హానికరమని ప్రచారాలకు కోట్లు ఖర్చు చేస్తూ అటువంటి వాటిని తాగమని వాటికి అనుమతులిస్తున్నట్లుంది. అధికారంలో ఉన్నవారు తలుచుకుంటే ఏమైనా చేయొచ్చని చెప్పే పాలకులు గోమాంస ఎగుమతులు ఎందుకు నిలుపలేక పొతున్నారు. ప్రాణానికి హానికరమైన .ధూమపానాన్ని. మద్యం ను , పర్యావరణానికి ప్లాస్టిక్తో ముప్పని తెలిసి వాటి తయారీకి అనుమతులు ఎందుకు ఆపడం లేదు. ఇది అర్థం కాని ప్రశ్న గా మిగిలిపోయింది. ప్రజలు ఇప్పటికైనా కుటిల రాజకీయ నాయకుల మోసాలను గ్రహించాలని కోరుతూ చిన్న ప్రయత్నం...

"గోవధ నిషేధాన్ని ప్రతి ఒక్కరూ సహకరించాలి"
"పరమత సహనం పాటించాలి" సర్వేజనా సుఖినోభవంతు... జై హింద్



ఎన్. ఆరిఫ్ అలి..
8074010854

- దేశ ఆర్థిక వ్యవస్థ కు తోడ్పాటునిచ్చే గొప్ప అవకాశం బక్రీద్ పండుగ"
- ప్రతి సంవత్సరం 3 కోట్ల మందికి పైగా ముస్లిం లు మన దేశంలో బక్రీద్ సందర్భంగా "ఖుర్బాని" పాటిస్తారు
- ఖుర్బాని ఇచ్చే జంతువు సగటు ధర కనీసం 25,000 నిర్ణయించినా ఏటా బక్రీద్ పండుగ ఖుర్బాని మహత్తర కార్యం ద్వారా రైతులకు ఏడు లక్షల యాభై వేల కోట్ల రూపాయలకుపైన ఆదాయం లభిస్తుంది.
- బక్రీద్ పండుగలో ఖుర్బాని ద్వారా రైతుల ఆత్మహత్యలు కొంతమేరకైనా ఆపవచ్చు
- ఏటా కనీసం 30 లక్షల రైతు కుటుంబాలకు ఆర్థికంగా లబ్ది ని,ఆదాయాన్ని చేకూర్చే మార్గం "బక్రీద్"పండుగ
- ఎకనామిక్ పాయింట్ ఆఫ్ వ్యూవ్ లొ చూస్తే 98 శాతం రైతులు హిందూ సొదరులే ఈ ఖుర్బాని ద్వారా అత్యధికంగా లబ్ది పొందేది హిందువులే
- 100% మన భారతదేశ గ్రామీణ ప్రాంతాల రైతులకు ఆర్థికంగా మేలు జరుగుతుంది.
- మైనారిటీ నాయకులు,"మొహసినె కాయనాత్" ఫౌండేషన్ వ్యవస్థాపకులు..ఎన్. ఆరిఫ్ అలి.. 9885404140

బక్రీద్ శుభకాంక్షలు
సూర్య వాస్తవం పాఠకులకు, ప్రకటనకర్తలకు, ప్రజలకు, అధికారులకు, అనధికారులకు, ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు...
చైర్మెన్ & రీజనల్ మేనేజర్
సూర్య వాస్తవం దినపత్రిక